రిజిష్టరు నెం. యల్. 3289　　　విడిప్రతి ఒక అణా　　　రిజిష్టరు యర్. సె.

గోలకొండపత్రిక

102770

ప్రతి సోమ, గురువారములందు ప్రకటింపబడును

సం॥ చందా రూ. ౬　　　ఫిబ్రవరి ౪ వ తేది ౧౯౩౭ గురువారము　　　అర్ధసం॥ చందా ౩

సంపుటము ౧౧ { తూపుబజారు, హైద్రాబాదు - దక్కన్. }　సంచిక ౨౪

శా ॥ ౧౩౫౮ == శ్రీధాతసం॥ పుష్య బ॥ ౯ గురువారము. == ౨౨ ఫర్వర్దీ ౧౩౪౬ ఫ.

ప్రాచీన భారతము - ౧. గణితము

—— బి. యన్. శర్మగారు, బి. ఏ.,

"నేను ప్రపంచమునందు విగత"
"మగుచున్న వివిధమతములను,"
"బోధింపబడుచున్న విద్యలను"
"ఆర్యావర్తము మూలస్థానమను"
"టు నిశ్చయము"

—సత్యార్థ ప్రకాశిక పు ౨౭౬.

పాశ్చాత్యదేశములందు రేయింబవలు కృషిసల్పుచున్న పండితుల నిష్పాక్షిక పరిశోధనలవలన ప్రాచీనభారతీయ విజ్ఞానచిత్రము ప్రపంచపటములపై ప్రదర్శిత మగుచున్నది ఋషిజనమునుండి వెలువడిన ధాతువు వెలువడుచున్నయుల్లోల్లసించిన కాలదిభారతీయ ప్రాచీనౌన్నత్యము, విజ్ఞానము అద్వితీయ విశేషత్వము; అసమాన పాండిత్యము, నాగరికత దృష్టిగోచరమగుచున్నది ఇది మనకు వ్యక్తమగుచున్నది శాస్త్రీకనిదర్శనము, నానావిధ గణితము-అంక, బీజ, రేఖ, క్షేత్రగణితములు, జ్యోతిశ్శాస్త్రము, ఖగోళశాస్త్రము-నందుగడించిన యపూర్వోన్నత్యము నేడు నిరుపమమైనదై మనకు సహిత మసమానమగుటయేగాక నిగూఢవిజ్ఞాన విజ్ఞానముసకు కేవలము పాశ్చాత్యులే యద్భుతమని వ్యామోహపడుచున్నవారి నిశ్చితములు భ్రమాత్మకములని తేటపడుచున్నది భారతీయ వివిధవిద్యల వికాసమునకు వైదికయుగమే యారంభమని నేటి పరిశోధనలు విదితపరచుచున్నవి

భారతీయ గణితశాస్త్ర ప్రాచీన్యత విశదపరచు క్రింది గ్రంథరాజముల కాలనిర్ణయము మనకు యత్యావశ్యకము:-

(౧) ఋగ్వేదము-వాజసనేయి సంహిత, శతపథబ్రాహ్మణము మొదలగునవి

(౨) శుల్బసూత్రములు-బౌధాయనము, కాత్యాయనము ఆపస్తంబ సూత్రములు మొదలగునవి

[౩] ఆర్యభట్టు, బ్రహ్మగుప్త, భాస్కరాచార్య మొదలగు గణితజ్ఞుల గ్రంథరాజములు

గణిత శాస్త్రాభ్యుదయమునకు ఋగ్వేదము, బ్రాహ్మణములందు వివిధ గలవు వీనికాలనిర్ణయ మతిక్లిష్టమైనను, నిది క్రీస్తుపూర్వము [౨౦౦౦ సంవత్సరములు] రచింపబడినట్లుగ పండితప్రమాణములు గలవు

బౌధాయనము కాత్యాయనము, ఆపస్తంభ శుల్బసూత్రములందు బీజ, రేఖాదిగణిత [illegible] కాని వీనికాలనిర్ణయమునందు విభిన్నతగలదు, వివిధనిర్ణయములని గ్రహించి బ్రహ్మదత్తుగారు కలిపి మంగీకరించుట సమంజసముగానుండును.

[౧] రమేశచంద్రదత్తు గారు౦ సం॥ క్రీ పూ
[౨] మాక్సుముల్లరు ౫౦౦-౨౦౦ ,,
[౩] డాక్టరు బుహ్లరు ౪౦౦ ,,
[౪] మాక్డొనెల్ ౫౦౦-౨౦౦ ,,

వీరందరిలో రమేశచంద్రదత్తుగారి నిర్ణయము ప్రమాణపూరితమగుటంజేసి శుల్బసూత్రముల కాల మించుమించుగా క్రీ పూ ౮౦౦ సం॥ ప్రాచీనమని యంగీకరించవచ్చును

క్రీస్తుశకము నాలుగవ శతాబ్దమునందు ఆర్యభట్టు మొదలగు గణితవేత్తలుగలరు పై యాధారములపై అంకగణిత సాధనము దీలకించెదము

అంక గణితము Arithmetic

అంకగణిత వికాసమునకు వైదికయుగ మారంభమనవచ్చును అల్పసంఖ్యనుండి యధికసంఖ్యవరకు గణించు పద్ధతి యావాదు సర్వసామాన్యమైయుండెననుట కిదియే ప్రబలనిదర్శనము.

"ఏకాచమే తిస్రశ్చమే పంచచమే"
"సప్తచమే నవచమే నవచమే ఏకాదశచ"
"మే త్రయోదశచమే ఏకాదశ"
"చమే త్రయోదశ చమే త్రయోదశ"
"చమే పంచదశచమే పంచదశచ"
"మే సప్తదశచమే సప్తదశచమే నవ"
"దశచమే నవదశచమే ఏకావింశతి"
"శ్చమే ఏకావింశతిశ్చమే త్రయో"
"వింశతిశ్చమే త్రయోవింశతిశ్చమే"
"సప్తవింశతిశ్చమే సప్తవింశతి"
"శ్చమే నవవింశతిశ్చమే నవవింశ"
"తిశ్చమే ఏకత్రింశచ్చమే"
"ఏకత్రింశచ్చమే త్రయస్త్రింశ"
"చ్చ మే యజ్ఞేన కల్పన్తామ్॥ ౨౪"
"చతస్రశ్చమే అష్టౌచమే ద్వాదశ"
"చమే ద్వాదశచమే షోడశచమే షో"
"డశచమే వింశతిశ్చమే వింశతి"
"శ్చమే చతుర్వింశతిశ్చమే చతు"
"ర్వింశతిశ్చమే అష్టావింశ"
"తిశ్చమే అష్టావింశతిశ్చమే ద్వాత్రింశ"
"చ్చమే ద్వాత్రింశచ్చమే షట్త్రింశ"
"చ్చమే షట్త్రింశచ్చమే చత్వారింశ"
"చ్చమే చత్వారింశచ్చమే చతుశ్చత్వా"
"రింశచ్చమే అష్టాచత్వారింశ"
"చ్చమే యజ్ఞేన కల్పన్తామ్ ౨౫"

—య ॥ అ ౧౮ మం ౨౪ ౨౫

"ఋగ్వేదాదిభాష్యభూమిక" గ్రంథమునందు స్వామి దయానంద సరస్వతులు, గణితప్రకరణమునందీ మంత్రము లనుగురించి వ్యాసము లగుచున్నవి. "(ఏకాచమే) ఈమంత్రముతో అంక, బీజ, రేఖాది గణితశాస్త్రములు విదితమగుటయే"

"గాక ప్రథమాంకమందలి ప్రథమసంఖ్య-౧"
"ను రెండుమారులు లెక్కించుటవలన ద్విత"
"యసంఖ్య-౧+౧=౨-లేటపడుచున్నది"
"ఇటులనే [౧]కు ముందు[౨]చేర్చుటవలన"
"[౩],[౧]కు ముందు[౩] చేర్చుటవలన [౪]"
"[౩]కి మూడుకలుపుటచే [౬]లేక [౩]ను"
"[౩]తో హెచ్చించుటవలన [౯]యగుచున్న"
"వి [౪]తో[౪] (౫)తో (౫), (౬) తో"
[౬] "[౭]తో[౭]చేర్చుట, హెచ్చించుట"
"వలన" "గణితము వివరముగా విశదమగుచున్నది"

ఈవేదమంత్రపఠనము గణితమందలి సంకలనము, గణితము [illegible] సుగమ్యమని బోధపడుటస్పష్టము

"ఇమామే అగ్న ఇష్టకా ధేనవ"
"స్సన్త్వేకాచ దశచ దశచశతం"
"శతంచ సహస్రంచ సహస్రంచా"
"యుతంచాయుతం చనియుతం"
"చనియుతంచ ప్రయుతంచార్బుదం"
"చన్యర్బుదంచ సముద్రశ్చమధ్యం"
"చాన్తశ్చ పరార్ధశ్చైతామే అ"
"గ్న ఇష్టకా ధేనవస్సన్త్వముత్రా"
"ముష్మిల్లోకే"

—యజు-అ-౧౭ మం ౨-

ఏకము, దశము, సహస్రము మొదలగు సంఖ్యలు వివరముగా నిమంత్రమునందు లేఖితమైయున్నవి

"శతపథబ్రాహ్మణము"నందలి అగ్నిచయన పరిశీలనమునందు నాలుగువేదముల వర్ణనలగానము గలదు-ఋగ్వేదవర్ణములసంఖ్య ౪లక్షల ౩౨వేలని తెలుపబడినది-

ఈవేదప్రమాణాధారముల, అంకగణితపద్ధతి-హెచ్చుసంఖ్యల లెక్కించుటవిశదపరచుటవలన వైదికయుగమందలి యార్యులు అంకగణితవిధానమును పూర్తిగా వికసింపజేసిరని గ్రాహ్యపడుటయేగాక క్రీ-౧౮వ శతాబ్దమువరకు పాశ్చాత్యుల కగోచరమగు నీగణితము భారతదేశమునందు సంపూర్ణవికాసము నొందినట్లుల విశదపరచుచున్నవి- సశూన్యదశాంకగణనవిధి- Decimal system of counting with the place of zero-వేల సంవత్సరములకు పూర్వమే మనఋషిప్రవరులుపయోగించిరి నేటి సకలలోకమాన్యమైనట్టి యీ గణితపద్ధతి భారతీయుల కృతజ్ఞత గనుపరచుట గొప్పవిశేషము-

బీజ రేఖాది గణితములందంక గణితముప్రాముఖ్యముగా నుపయోగమగుచుండుటచే "శుల్బసూత్రము"ల కాలమునందీ "యంకగణిత" మత్యున్నతస్థానమలంకరించియుండినట్లుల దోచుచున్నది "శుల్బసూత్రము"లందు బీజరేఖాదిగణితముల వర్ణనలుగలవు అటుతర్వాత ఆర్యభట్టుకాలమువరకీ యంకగణితమునుగురించి యింతగా విశేషము లేవియు లభించుటలేవు. "శుల్బసూత్ర", "ఆర్యభట్టు"కాలములమధ్యన నెప్పుడో-నాటి ఆర్యభట్టుకాలమునందేయైయుండవచ్చును గణితమందలి విశేషాంగమగు "సశూన్యదశాంకగణనపద్ధతి" యవిష్కారము జరిగియుండునని మిక్కిలి సముచితముగా దోచుచున్నది పాశ్చాత్యపరిశోధకుల ప్రమాణానుసారము ది యరబుల యవిష్కారముగా విదితమైనది కాని యిది భారతీయ యవిష్కారమని విశదపరచు ప్రమాణములనేకములుగలవు దీని యవిష్కారమునకు పూర్వము గణితజ్ఞులసంకటములెట్లు పరిగమించుట ప్రస్తుతము గాజాలదు.

ప్రథమసంఖ్యల- ౧,౨,౩,౪,౫,౬,౭,౮,౯,౧౦-తోనే పెద్దసంఖ్యల నాయాసముగా లిఖించుటయందీ "సశూన్యదశాంకపద్ధతి"కి పెట్టినదిపేరు ౧౨౩౪ సంఖ్య వ్రాయవలసివచ్చి-౧౨౩ వ్రాసి ౯,౩ వ్రాసి సంఖ్య పూర్తి చేయుచున్నది ఈపద్ధతియుల్లపుడుటకు పూర్వము పెద్దసంఖ్యల వ్రాయుటమంచెట్టి కష్టపడవలయుండెనో క్రిందివిషయముల విశదపరచగలవు

[౧] అశోకుని కాలమున యీపద్ధతి లేకుండెను అందువలన పెద్దసంఖ్యల-౨౫౬ సంఖ్యను ౨+పందలరెండ+౬(ఆరు)-విభిన్నముగా లిఖింపబడుచుండెనని యానాటిశిలాశాసనములు వెలువడుచున్నవి

(౨) క్రీ ౧౦ శతాబ్దమువరకు యవన-Greece-దేశమునందొక విచిత్రగణనపద్ధతి-Abacus-టుల నాచరింపబడుచుండెను ?

Abacus

ఏకము దశము శతము సహస్రము దశసహస్రము
౧ ౨ ౩ ౪ ౫

సంఖ్యనుబట్టి స్థానము లేర్పరచి తదానుగుణ్యముగా యా సంఖ్య-౧౨౩౪౫-లిఖింపబడుచుండెను. శూన్యస్థానమునకై నొకవిధి వాలీగానుండదు మంటను యీపద్ధతి కష్టసాధ్యమనుట నిశ్చయము

"సశూన్యదశాంక గణనపద్ధతి" దాంతనోమునందే ప్రప్రథమమున యవిష్కరింపబడెనో యెవరికి [illegible] కొందరు నిర్ణయములు గలవు పాశ్చాత్యవిద్వాంసులు అరబ్బుదేశము లందీపద్ధతి క్రీ ౧౨ శతాబ్దము వరకు అరబ్బుల ద్వారా ప్రవేశించెనని [illegible] ఇది భారతీయ యవిష్కారమని [illegible] తీయులవలననే యరబులు గ్రహించిరని యంగీకరించిరి. క్రీ ౯ శతాబ్దము నందలి అల్ బిరూని, మహమ్మదు తమరచనలయందు భారతీయ సశూన్యదశాంక గణనపద్ధతిని [illegible] పండితుల ప్రశంసించిన నిదర్శనములింకను [illegible]

గలిగియున్నది. క్రీ ౧౨ శతాబ్దమందలి ఆల్బెరూనియాదులవంటి విచిత్రపద్ధతులయొక్క యవిష్కారము భారతీయులదేగాని మహమ్మదీయులకు గాదని రూఢిగా నిర్ణయించినవిషయములు గ్రంథస్థములై యున్నవి. అరబ్బీభాషయందంకగణితము "హిందస్సా" నామముతో వ్యవహరితమగుటచే యరబులు భారతీయులనుండి గ్రహించిరనుట కన్యనిదర్శనముల వసరములా? భారతీయ యవిష్కారమని విదితమగుటలేదా? యూరపునందు ప్రవేశపెట్టినది యరబులే; భారతీయ, యవనగణితములందు నిష్ణాతులైన యరబుగణితజ్ఞులే సశూన్య దశాంశగణనపద్ధతి భారతదేశమునుండి బడయగలిగిరని యంగీకరించిన సత్యము భ్రమాపూరితమని రుజువుచేయుట పండితలక్షణమా? చారిత్రకబలమా?

భారతవర్షము నందీపద్ధతి క్రీ. ౭ శతాబ్దము వరకే యాచరింపబడుచుండినటుల వరాహమిహిరు (క్రీ. ౬ శతాబ్ది)ని గ్రంథములు విశదపరచుచున్నవి వానియందు సంఖ్యోల్లేఖనము— ౩౭౫౦ సంఖ్య— నిటులగలదు —

"ఖబాణాద్రిరామాః"

(అంకానాం వామతో గతిః)

రామ—౩ దశరథి, పరశురామ, బలరామ

అద్రి—౭ హిమవింధ్యాది

బాణా—౫ సుమశరాస్త్రములు

ఖ—౦ ఆకాశశూన్యద్యోతకం.

"ఖ" శూన్యద్యోతకమగుటచే వరాహమిహిరునికి శూన్యసంఖ్యోపయోగము, మహాత్మ్యము సంపూర్ణముగా విదితమైనటుల తెలియుచున్నది.

క్రీ. ౫ శతాబ్దమందలి ఆర్యభట్టువర్గమూల—Square root— ఘనమూల—Cube root—ముల దీయుపద్ధతి చక్కగా వర్ణించియున్నాడు. "శూన్య" సంఖ్య ప్రయోజనమాతనికి విదితముగా నుండిన వర్గములమూలముల విడదీయుపద్ధతి పూర్తిగా యసంభవమైయుండి యుండెడిది. పాంచాల సొంతమందలి "బఖ్షాలీ" నగరమునందు లభించిన హస్తలిఖిత "అంకగణిత" మునందు "సశూన్యదశాంశ గణనపద్ధతి" యే పూర్తిగా యవలంబింపబడియున్నది. ఇది క్రీ. ౩ లేక ౪ శతాబ్దమునందు రచితమైయుండునని పరిశోధకుల యనుమానముగలదు.

ఈపద్ధతి క్రీ— ౭,౮ శతాబ్దములలో దేశమంతటను వాడబడుచుండినటుల, ఆ కాలపు శాసనములందలి సంవత్సరముల లిఖించుటలో— తెలియుచున్నది భారతీయు లీయమూల్యపద్ధతి కనిపెట్టి గణితక్షేత్రమునందు భారతీయగౌరవము చిరస్థాయిగా నుండునటుల జేసి ప్రపంచమునకొక మహోపకారము ప్రసాదించి ధన్యతబడసిన విషయము గర్వనీయాంశము.

ఆర్యభట్టు, వరాహమిహిరుని కాలమున జ్యోతిశ్శాస్త్రము గడించినయౌన్నత్యము పూర్వము దీనికి గణితమునకుగల ఘనిష్టసంబంధము సర్వజన విదితము భాస్కరాచార్యుని [క్రీ. ౧౨ శతాబ్దము] "సిద్ధాంత శిరోమణి" గ్రంథరాజమునందు, అంకగణితము సుబోధకముగా యున్నదనుట కా గ్రంథమందలి పాటీగణిత [లీలావతి] ధ్యాయపఠన మొనరించువారికి విదితము.

పాశ్చాత్య పరిశోధనా వ్యామోహమును విడనాడి నిష్పాక్షిక పాశ్చాత్యపండితుల యభిప్రాయము చారిత్రకదృష్టితో దిలకించిన చారిత్రక రహస్యము గ్రాహ్యమగును భారతదేశమునందు వికాసమునొందిన అంకగణితము క్రమముగా పాశ్చాత్యదేశములకు ప్రయాణమైనవిషయము కేటతెల్లము కాగలదు.

"నేడు మనముపయోగించుచున్న అంక, బీజగణిత రూపరేఖలు పూర్తిగా భారతీయులవే, గాని యవనులవి మహమ్మదీయులవి గాదు. సంపూర్ణగణితచిహ్నములు, భారతీయ గణితపద్ధతి బీజగణితమార్గములు భారతీయ అంకగణిత సూత్రములు గలగాథలందలి ప్రాచ్యులు గౌరవార్హులని విశదపరచుచున్నవి. వారి బుద్ధి కౌశలమునకు సమానమని తెలియుటలేదా?"

— కజోరిగారి గణితశాస్త్రచరిత్రము

ఇంతేగాదు

"యవనుల అంకగణితముకన్న భారతీయులది యత్యుత్తమము, అసమానము నేడు మనము పయోగించుచున్నదే భారతీయ అంకగణితము.

— డీమార్గన్

విశదపరచిన చారిత్రక నిదర్శనములు చాలవా?

గణితమునందా కాలములో— ప్రాచీనకాలము— భారతీయులసమానులుగా నుండిరి గొప్పగణితజ్ఞులు, సంఖ్య నెంతవరకైనను వృద్ధిపరచగలరు —Raise the numbers to Various powers వర్గ,ఘనమూలములు— Extraction of Square a cube roots విడదీయుట వారికొక పిల్లలాటగా నుండియుండెను.

భారతీయులు "సశూన్య దశాంశగణన" పద్ధతియేకాక సంఖ్యాచిహ్నములు, దేనిని మనము "అంకము" లని—Numerals —వాడుచున్నామో, సహితము కనిపెట్టి ప్రపంచమునకు మార్గమేర్పరచిరి "సుబంధు" "కృత" "వాసవదత్త"— సంస్కృతగద్యకావ్యము——మునందు నక్షత్రములు శూన్యసంఖ్యలో వర్ణితములైయున్నవి. అసమానశక్తి విభజనము —Unequal distribution of forces వలన వస్తువునకు రసాయనక మార్పేర్పడును రహస్యమా వాడు గణిత చమత్కారములో వివరించినది అనగా "౧" సంఖ్య సహస్రశత, దశ స్థానములందేగాక యేకస్థానమునందు సహితముండుచున్నదని పైరహస్యము "వ్యాసభాష్యము" నందు వివరింపబడినది.

ఖలీఫా వాలీద్— క్రీ. ౭౦౫—౧౫— కాలమునందుసహితే మరబులు సంఖ్యావివరణముకై యక్షరచిహ్నములపై యాధారపడియుండిరి. అంతవరకు అంకములే లేకుండియుండెను. క్రీ ౭౭౩ సం॥న హిందూమతప్రచారకులు కొందరు మన్సూర్ దర్బారునకేగ వారివలన జ్యోతిష్య మూదవలు కనుగొని ఖలీఫామామూగారి గ్రంథపాలకుడగు మూసా వీనిగురించి గ్రంథమొకటి రచించెను "భారతీయులవలన అంకరహస్యము తెలిసి దేశీయులకు అంకగణితము, విచ్ఛేద సాదృశ గణితము— Analytic calculus— బోధించెనని కోల్బ్రూకు తన అంకగణిత, బీజగణిత గ్రంథమునందు విశదపరచెను.

"నేడు మనముపయోగించుచున్న సంఖ్యాచిహ్నములు భారతీయుల యత్యుత్తమచిహ్నములు"

—అల్బెరూని

"క్రీస్తుశకారంభమున చీనావారు బౌద్ధుల వలన విశదపరచిన "సశూన్యదశాంశగణనపద్ధతి" యవలంబించి సంఖ్యలపైనుండి క్రిందికివ్రాయు పద్ధతి మార్చి భారతీయులమాదిరి ఎడమనుండి కుడికి వ్రాయ మొదలిడిరి"

— జైనీజు సోషియాలోజి.

బీజ గణితము— Algebra

అంకబీజగణితములందెక్కువసామీప్యసంబంధమున్నటుల ప్రతి గణితశాస్త్రవిద్యార్థికి విదితము అంకగణితముయొక్క అధికవికసితరూపమే బీజగణితమనవచ్చును. దయానందస్వాములవారి మతానుసారము బీజగణితోల్లేఖనము యజుర్వేదమంత్రమునందు వివరముగా గలదు —

"అంకములవలన యేగణితము విదితమగుచున్నదో యాది నిశ్చిత అసంఖ్యాత పదార్థము లందుకూడ గలవు. అజ్ఞాత పదార్థములసంఖ్య తెలుసుకొనుటకే బీజగణితమగునో వదియు [ఏకాచమే... మంత్రములలన] సంకేతమునందియే విశదమగుచున్నది.

— ఋగ్వేదాది భాష్యభూమిక (గణితవిద్యా ప్రకరణము)

వైదికయుగమునందే బీజగణితమునకు బీజారోపణము జరిగినదికొన్ని శతాబ్దముల గడించినటుల "శుల్వసూత్రము లందుగలదు— నేడు రేఖాంకగణితసమస్యలు బీజగణితసాయమున విడదీయబడునటుల శుల్వసూత్రకాలమున తెన్నిరేఖాయవిష్కరించియుండెడివారు. భా...

వందు సహితము పరిష్కరింపబడుచుండెడవనుటక్రిందివిషయము గమనార్హము

(౧) ౧ వర్గ—Square— భుజము— Side—నిడుపైన, ౧ వృత్త— Circle— వ్యాస—Diameter— నిడుపైన దీని (వృత్తము) వైశాల్యము లేక క్షేత్రఫలము—Area— గ యైనచో

$$ల = ౧\left(౧ - \frac{౧}{౮} + \frac{౧}{౮ \times ౨౯} - \frac{౧}{౮ \times ౨౯ \times ౬} + \frac{౧}{౮ \times ౨౯ \times ౬ \times ౮}\right)$$

అనగా $\frac{[illegible]}{౯} - \frac{౧౨౨౮}{౧౩౯౩}$

$$(౨)\ ౨\text{—}౨ = ౧ + \frac{౧}{౩} + \frac{౧}{౩ \times ౪} - \frac{౧}{౩ \times ౪ \times ౩౪}$$

"ఈపద్ధతి కేవలమాధునికముగా ప్రతీతమగుచున్నది పారిభాషికమునందిది "అపూర్ణాంతరము సైకాంశరూపాంకము — The process of converting a fraction into partial fractions, with unit numerators నందు పరిణమింపబడుచున్నది.

—ప్రొఫెసర్ ఆల్టెకర్

ఆధునికపద్ధతులననుసరించి బీజగణితసమస్యలు నేటికి రెండువేల సంవత్సరములకు పూర్వము విడదీయబడుచుండుట యాశ్చర్యకరము "శుల్వసూత్రము" ల కాలమువరకే గణితభాగమందలి యీపద్ధతి —బీజగణితము —యభివృద్ధిబడసియుండును. తర్వాత ఆర్యభట్టుకాలమువరకు దీనియందంతగా విశేషమేదియు గోచరించుటలేదు,

ఆర్యభట్టు [క్రీ. ౫ శతాబ్దము]దీనిని యభివృద్ధిపరచుటకు ప్రయత్నించినటుల తెలియుచున్నది. "ఆర్యాష్టశతకము నందలి తృతీయ పరిచ్ఛేదమందు గణిత సంబంధములో యత్యావశ్యకవిషయ పరిశీలనముగలదు.

[౧]వర్గమూలము విడదీయువిధానము— Ruleson Involution or square root

[౨]ఘనమూలము విడదీయునియమములు Ruleson Evolution or Qube root

3. Progression [ప్రోగ్రెషన్] నియమములు.

౪. వృత్తప్రశ్నలు Poblems of Circles

౫. Identities in algebra బీజగణితమందలి ఐడెంటిటీలు

౬. Rules about Series—సిరీస్ నియమ నియమములు లేక వరుస సంబంధ నియమములు.

ఆర్యభట్టుకాలానంతరము దీనియందును కంత యభివృద్ధికలిగినది—బ్రహ్మగుప్తుడు [క్రీ ౭ శతాబ్దము]దీనియందు ప్రసిద్ధ పండితుడుగా వినుతికెక్కెను. బీజగణితమునందు వీరు శోధించి కనిపెట్టిన క్రిందివిధానములకు వర్తమానగణితజ్ఞులు సర్వదాకృతజ్ఞులు.

౧—౧ యొక్క వర్గమూలము "$\pm$ అ" యగును—

౨—ఇండిటర్మినేటు—అనిశ్చిత సమస్యల— Indeterminate Problems—ను విడదీయుటకు ప్రయత్నించి యనేకాంశములందు సఫలతగాంచెను—

If Three unknown quantities are to be found out by means of two equation only then the Problem becomes indeterminate

Viz —

$ax + by = c$

$a'x + b'y = c'$

అనగా మూడజ్ఞాత సంఖ్యలను రెండు సమీకరణములు—Equations—లో విడదీయుట Indeterminate— ఇండిటర్మినేటు—సమస్యలనబడును,

"శుల్వసూత్రము"లందు బీజగణిత వివరములేఖితములైయున్నవను రహస్యము ప్రాచ్యులకు గ్రాహ్యమైయుండినను నూతనకారణము

భాస్కరాచార్యాదిగణితజ్ఞులు యీభాగమందభివృద్ధి పరిశ్రమచేసి యనేక నూతనాంశములు కనుగొనినటుల వారిగ్రంథములవలన తెలియుచున్నది.

క్రీ. ౮ శతాబ్దమువరకు యవన దేశీయులకు బీజగణితమన నేదియో తెలియకుండెడిది. విద్యలన్నియు యవనదేశమునుండియే యూరపునకు దిగుమతియైనందున యూరపువాసులకు సహితమిదియంతవరకు తెలియనిదిగానుండియుండెను. అరబులు క్రీ.౮ లేక ౯ శతాబ్దమునందు యూరపుదేశమునకు గణితపాఠమొసగిరి అరబులు బీజగణితమును భారతవర్షమునుండియే గ్రహించినటుల వారిరచనలు స్పష్టపరచుచున్నవి. పాశ్చాత్యదేశమునందీగణితము కనుగొనిన డియోఫాంటస్ (క్రీ ౩౬౦) హిందూదేశమునుండి గ్రహించినటుల కజోరి, హీత్ పండితుల యభిప్రాయము లేకాక డి. మార్గను మతానుసారమిది హిందువుల—భారతీయుల—శోధనాఫలితమని రూఢిపరచబడినది సంయుక్తాయుక్తా సంఖ్యలపైగాని లేక పరిణామములపై నుపయోగించు యంకగణితమక్రియను బీజగణితమని నిర్ధారణ జేసిన యీయమూల్యనుపజ్ఞాగౌరవార్హులు భారతీయులుమాత్రమే యని హ్యాంకల్ నిర్ణయించెను

కోల్బ్రూకు మతానుసారమీక్రింది విషయములందు భారతీయులఘనత, విశేషనాశక్తి ప్రత్యేకముగా ప్రదర్శితమగుచున్నది—

౧ అత్యుత్తమసంకేతమానము

౨. ఒకదానికన్న నెక్కువ యజ్ఞాతరాశులుగల సమీకరణ నిర్వాహకము— Equations Involving more than one unknown term (మహమ్మదీయులు వీనినే అమిశ్ర, మిశ్రసమీకరణములని వాడుచుండిరి.)

3 శ్రేష్ఠతరగత సమీకరణ నిర్వాహకము— Resolutions of epuations of a higher order

౪ ఏకద్వితీయాంశానిశ్చయ సమస్యలపరిష్కారసామాన్యపద్ధతులు—General methods for the solution of indeterminate Problems of first and secoed degrees.

౫ జ్యోతిశ్శాస్త్ర పరిశోధనలందు, రేఖాగణితోపపాదనములందు బీజగణిత ప్రయోగము— Application of algebra to astronomical investigations of geometrical demonstrations

దీనియందు భారతీయులు కనిపెట్టిన నూతనాంశములు, నళినీవిహారిమిత్రగారి నిర్ణయానుసారము, గమనార్హములు.

౧ కేవల ఋణరాశిభావము—The idea of an absolute negative quantity

౨ వర్గసమీకరణ పరిష్కార ప్రథమ వివరణము.

3. అనిశ్చయ సమీకరణములు,

౪ ద్వితీయవర్గానిశ్చయ సమీకరణములు.

వర్తమానకాలపు బీజగణితోత్పత్తివిష్టములని వ్యవహరితములగు మూడుయూహలను ప్రశంసించు కోల్బ్రూకిటుల నిర్ధారపరచెను—

౧ ఒక లంబత్రిభుజమందలి కర్ణవర్గము యితర ద్విభుజముల వర్గముల మొత్తముతో సరిపోవును. భాస్కరాచార్యుని బీజగణితమందీ పరిష్కారముగురించి రెండుమార్గములు గలవు వాలిస్ (క్రీ. ౧౬౧౬—౧౭౦౩) తన "కోణశాస్త్రవ్యాఖ్యానము" నందు విశదపరచిన మార్గము వానియందొకటగను గలదు.

౨ ఏకాంతానిశ్చయ సమస్యసాధారణపరిష్కారము— ఆధునికులకు మొట్టమొదట గౌలి? డి మెజారీక్— [క్రీ. ౧౬—౨౪] భారతీయులే వాడో దీనిస్మరణ గాని తగుమార్గము నిర్ణయించియున్నారు.

3 ద్వితీయాంశానిశ్చయసమస్యల పరిష్కారము. యూలర్ (క్రీ ౧౭౦౭—౮౩) దీనిని కనుగొనినటుల గౌరవింపబడినను వేలసంవ

(౩ వ పేజీ చూడుడు)

బహిరంగ విజ్ఞప్తులు

ఒక బడియైనను లేదు

మక్తా యెల్లారెడ్డిపేట మొదలుగాగల గ్రామములు రాజాభగువాన్ దాసు [మక్తాదారు] గారి ఆధీనములో వుండినవి. సన్ ౧౩౩౯ ఫసలీ వరకు ఒక ఉర్దూ పాఠశాలయు, ఒక సంస్కృత పాఠశాలయు వుండెను. ఉపాధ్యాయులిరువురు కీర్తిశేషులు కాగా పాఠశాలలెత్తివేయబడెను. వాల్గుసంవత్సరముల క్రిందట నొక శాస్త్రి గారిచే సంస్కృత పాఠశాల నడుపబడుచుండెను పైశాస్త్రిగారు బ్రాహ్మణ, వైష్ణవుల తప్ప ఇతరజాతీయులకు గీర్వాణాంధ్రభాషలు చెప్పగూడదనిరి. ఉర్దూపాఠశాల పేరిట నిప్పటికి నొక వృద్ధ మహమ్మదీయ సోదరుడున్నాడు, కాని ఇచ్చట నూటికొక్కరు విద్యావంతులు ఈ గ్రామములో తహశీలు ఆఫీసు గూడా కలదు ఇక్కడి జనసంఖ్య దాదాపు ౨౦౦౦ ఉన్నది. కాని ఈ గ్రామమునకు ఒక ప్రైమరీ పాఠశాల ఉన్న ది వక్కనైయున్నది, ఇక్కడ చుట్టు ప్రక్క గ్రామాలలో ఒక్క లోకల్ ఫండు పాఠశాల అయినా వుండకపోవలయును యీ మక్తా ముఖ్యమైన గ్రామాలలో దాదాపు క్రిందివిధముగా లోకల్ ఫండు సంవత్సరాదాయము

రూపాయిలు	గ్రామము పేరు
౯౫౦	యెల్లారెడ్డిపేట
౩౭౦	గొల్లపల్లి
౫౭౫	బొప్పాపురం
౭౫౦	కోరుట్లపేట
౫౧౫	నారాయణపురము

ఇంత ఆదాయము వచ్చుచుండగా నొక పాఠశాల అయినా నిర్మించకపోవుట విచారణీయము. ఖాన్గీ పాఠశాలనిర్మించి బాలురకు విద్యగరపింపుదమనిన ఖాన్గీ పాఠశాలగక్షికి బయపడి ఒక ఉపాధ్యాయుడైనను ముందంజవేయడు. ఎవరయిన నొకరువచ్చినను రెండుమూడు మాసములు అక్కట లేచిపోవును ఇంతవరకు నొకవిజ్ఞప్తులొకలు పండు పాఠశాలనిర్మించగలందుకు తహశీల్దారు గారివద్ద పెట్టుకొనగ పాదు పైఆఫీసులకు వ్రాసినారని తెలిసినది ఇకపైననూ చింపబడినరీతిగా పాఠశాలలు నిర్మించుదురని మేమెల్లరము మా మక్తాదారు గారిని వినయముగా విన్నవించుకొనుచున్నాము

ఇట్లు
విన్నవించువారు, రైతుసంఘము.

ఆ భ్రమరాంబిక గ్రంథాలయము

జనత్కా౯ ౯-౮-౮౬ ఫ

ఈ గ్రామములో జా[illegible] ఆంధ్రగ్రంథాలయ మనుదలో క[illegible] గాలయము స్థాపింపడి మామి మూడు నె[illegible]కొవచ్చును ఇప్పడు ఈనూతన గ్రంథాలయము మూయబడవలసి వచ్చునేమోయను భయముగలుగుచున్నది ఎందువనగా. గ్రంథాలయాభివృద్ధికొరకు యెవ్వరికిని శ్రద్ధలేకపోవుట చందాలు సరిగవసూలుకొకపోవుట, గ్రంథాలయమునకు యెవ్వరును రాకపోవుట —యిటువంటిస్థితులు గలుగుచున్నవి కొందరుసోదరులు ఈ గ్రంథాలయవృద్ధికొరకు ఒకసభగావించి దీనికి సంబంధించిన సంగతులను కొన్నిటినిచర్చింప మార్గశిర ౧౧ ౧౦సభ నిర్ణయించియుండిరి అదినముసుమారు యేడెనిమిదిమంది తప్ప, యెవ్వరును రానందున ఆరోజు సభమార్చి పుష్యశు॥౫ యేర్పాటు చేసిరి ఈ దినమునూడ యెవ్వరును రానందున సభగావింపలేదు ఈ గ్రామములో సుమారు రెండు వందలకు పైగా వైశ్య అగ్రహాములు కలవు ఇటి వైశ్యుల సహాయము లభించుటలేదు మన వైశ్యులు యజ్ఞయాగములకు మరియు కెన్ని యో కార్యములకు వేలకు వేలియగలుచు గ్రంథాలయమునకు నాల్గణాలు యిచ్చుటకు వెనుదీయుదురు ఇప్పటినుండి తప్పక ప్రతినెలకు ఒకసభగావించి, ప్రతిసోదరుడు యిట్టిగ్రంథాలయాభివృద్ధికొరకు పాటుపడగలరని వేడుచున్నాము.

ఇట్లు
గ్రంథాలయ శ్రేయోభిలాషి.

[illegible] వ పేజి తరువాయి

శ్వరము లకు ప్రత్యేక భారతీని పరిష్కరించి ధన్యులైరి. భిన్న రాశియందు "లవము నంద-Placing the [illegible] denomerator in a f[illegible] రాచార్యులు కనుగొనెను సం[illegible] -Radical sign) చెను క్రీ౦ ౭ శతాబ్ది లకవిదితము గనే యుం దేశీయుల కొరంధమున రచినవారు "[illegible]"

ఇంతేగాక భాస్కరమానబుద్ధిః లమతో [illegible] చెను:—

క + ౦ = క

తెలంగాణా వార్తలు

ప్రచారము

జనసంఘము

౨౮-౮-౩౬ వరకు]

…డెములో

…రా. దేవులపల్లి …యాంగుప్తగారును …లిసి ఆంధ్రోద్య… …చ్చటించనైనది …వ, పైప్రముఖు… …రావుగారును …వకు, ప్రకం…

…లవాలితో …తాలూకా …గ్రాసంమకా …సివారనియు, …రమనియు ప్ర… …సిచారని సమ… మొదలు శ్రీయుత …వుగారు తమయమా… …లమునుండి కొన్నిదినన…, వెంటదీసుకొని అనితరసా…మ్యప్రచారమొనర్చుటకు కార్యక్ర…ము కొనినారు.

తమ్మరలో

ఈ గ్రామములో రైతుసంఘము స్థాపించ నైనది సంఘమువారు గోలకొండపత్రికను తె ప్పించుకొనుచున్నారు.

చిలుకూరులో

ఈ గ్రామం ఖమ్మంబోవురోడ్డు నానుకొని ఉన్నది ౪౬౦ గృహము ౨౪౩— జనులు ఉన్నారు. అతిపురాతన దేవాలయములు ౩౹ గ్రామములోను, ౧ కొండమీదను ఉన్నవి

కేశవస్వామి దేవాలయముముందు రాతిధ్వజస్తంభము పైన రెండుగజములవరకు నలువైపుల శాసనాక్షరములు చెక్కబడిఉన్నవి

లక్ష్మీరూపముల శిలవు

కోదండరాములు కోనేటిదగ్గర అతివిచిత్రమైన కోనేరు త్రవ్వింపబడి ఉన్నది …కోనేరులోపల ౨౦౦ జనము భోజనమొనర్చవచ్చును దక్షిణదిక్కు జినినిర్మాణము ప్రాచీనాంధ్రుల శిల్పకౌశల్యమును చాటుచున్నది

పాఠశాల

సర్కారీ ప్రాథమికపాఠశాల యభివృద్ధి యైయున్నది

యువజనులు

…వాంగ్రహా పాలిటయమున …౦ముకొ… …న్నారు గోలకొండపత్రిక …ప్పించుకొను టకంగీకరించినారు

ప్రబోధము

తాలూకా కార్యనిర్వాహకులవారితో అం… …వ్యము …త్వము ప్ర… …

కలదుగా…

గృహము… … … … గల గ్రామం … … … వున్నారు కేశవస్వా… … …న్నది.

విద్యాలయము

ఒకఉపాధ్యాయుడు గలలోకల్ఫండు మదరసా ఉన్నది. సవర్ణులతో పాటుహరిజనబాలురను పాఠశాలకువచ్చునట్లు ప్రచారమొనర్చబడినది

శ్రీసీతారామపుస్తక భాండాగారము

రాజా నారపరాజు వేంకటరాఘవరావుగారు దాదాపు ౧౦ సంవత్సరములక్రితము యీగ్రంథాలయమును స్థాపించినారు పలురకముల పుస్తకములు ౨౦౦౦ ఉండియున్నవి గ్రంథాలయకార్యదర్శి నర్సింహారావుగారు (సంస్థాపకుల సోదరులు) అకాల మరణమొందుటవల్ల మూలబడియుండెను పైతేదులందుతిరిగి గ్రంథాలయము పునరుద్ధరింపబడినది రా॥ నారపరాజు శేషగిరిరావుగారు కార్యదర్శులుగను, శ్రీ తిరువగిరరంగాచార్యులుగారు సం॥దర్శులుగాను, ఎన్నుకోబడి ఉన్నారు

ప్రబోధము

ప్రజాప్రముఖులు ఐంచుమించు ౩౦ మంది వచ్చియున్నారు గ్రామపారిశుధ్యము, ఐదవాంధ్రమహాసభాతీర్మానముల సారాంశము, హరిజనోద్ధరణమున్నగువవి కార్యనిర్వాహకులవారు ఇష్టాగోష్ఠిగా మాట్లాడిరి ప్రస్తుతం "గోలకొండపత్రిక"ను సంఘంవైపునుంచి గ్రంథాలయమునకు ఒకసం॥రం ఉచితముగా నొసంగునట్లు తీర్మానింపబడినది

భజనసమాజము

శ్రీ॥ శేషగిరిరావుగారి ఆధ్యక్షతక్రింద భజనమండలి స్థాపింపబడినది.

రేపూరు (రామాపురం)

ఈగ్రామం మహబూబునగరమునకు ఆగ్నేయమూలన, కృష్ణానది ౪ మైళ్లదూరమున కల్గియుండును గృహసంఖ్య ౬౨౪, జనసంఖ్య ౪౦౦౦. రెండు దేవాలయములు పాడైతము లైఉన్నవి అతి బీదలు ౧౩ కుష్టురోగులైఉన్నారు.

శాసనము

గ్రామదక్షిణభాగమందు గణపతికుంట కట్ట మధ్య ౨౺గజముల ఎత్తురాతిస్తంభముపై వెనుకటి ఆంధ్రనాయకుల కీర్తి చెక్కబడిఉన్నది.

పాఠశాల

ఇద్దరుఉపాధ్యాయులుగల సర్కారువారి ప్రాథమికపాఠశాలఉన్నది చపరాసీగూడాఉన్నాడు కాని బాలబాలికలయందు శ్రద్ధవహించినట్లు కనపడదు. బడికిరావటమువరకైనా చేర్చుకున్న బాగని పిల్లలనుపిలచిపిలచి వేసారుచున్నామని ఉపాధ్యాయులవారు సెలవిచ్చిరి ఇంతనిరాదరణకు కారణమేమో విచారించదగియున్నది

శ్రీ గోపాలకృష్ణ పఠనాలయము

న వ యు వ కు లు పై గ్రంథాలయమును స్థాపించియున్నారు …సంఘమునుండి సంవత్సరంవరకు, గోలకొండపత్రిక ఉచితముగాన్వా డినది గ్రామపారిశుధ్యము …గా లేదు.

ప్రసాదము

రాజకీ… …మత్యము హిందూమహమ్మదీయసఖ్యము మద్యపాన దుర్గుణములగురించి ప్రబోధము చేయనైనది

రజతోత్సవచిహ్నముగ ధర్మశాల

మోటారు ప్రయాణీకులకు అనుకూలముగా నుండవలెను

సిద్దిపేట, ఇన్ఫ్రందారు ౨౯

చాలామంది దగ్గుమరియు జ్వరముల చేపీడింపబడుచున్నారు పారిశుధ్యముకొంతవరకు బాగుగానున్నదని చెప్పవచ్చును. అయినను చాలా రోడ్లునిర్మాణమునకు వేచియున్నవి. ప్రస్తుతము ౧౨ పెట్రోమాక్సుదీపములును, ఇదివరలోగల ఇతరదీపములున్నను వలసినంత వెలుతురులేను గ్రామావరణపెద్దదైయుండుటచే మరిపన్నెండు పెట్రోమాక్సుదీపము లవసరమైయున్నవి అప్పుడుగాని కొంతవరకు నయమనిఅనవచ్చును.

సర్కారుబస్సునిలచుస్థలము గ్రామమధ్యభాగములో టప్పాఖానాయెదుట నియమింపబడియున్నది కాని అక్కడ ప్రయాణీకుల సౌకర్యార్థమై నొకపాకగాని, ప్రత్యేకవిశ్రమ గృహముగానిలేదు మోటారుకై నిరీక్షించుచుండువారు టప్పాఖానవరండాలో లేక రోడ్డుపైననో గంటలకొలది యుండవలసి వచ్చుచున్నది ఈబస్సులకొరకు ప్రస్తుతము నిర్ణయించిన స్థలమునకన్ని వైపులందును, దుకాణములు గలవు వానిలోనే యొకదానిని కిరాయకు తీసికొని ప్రయాణీకులకుగాను ఏర్పరచుట అత్యావశ్యకము. లేదేని రజతోత్సవచిహ్నముగ బ్రాంచి స్కూలుముందట నిర్మింపబడనున్న ధర్మశాల (ముసాఫరుఖాన) ఇప్పుడు నిర్ణయింపబడిన మోటారునిలుచుస్టేషన్కు సమీపములో నిర్మించిన ఇటుబస్సుప్రయాణీకులకు సౌకర్యము కలుగుటయేగాక ధర్మశాలయనుపేరు సార్థకమగును

కామారెడ్డి వార్తలు

కామారెడ్డి, ఇస్ఫందారు ౨౯

కాలమానపరిస్థితులు బాగుగానున్నవి దోమలువిస్తారము గానుండుటచే మలేరియా సంభవించుభీతికలుగుచున్నది. గ్రామములోగల కాల్వలు చాలాఅసహ్యముగా నుండుటచే దోమలు మరింత వృద్ధియగుచున్నవి ఒక క్రొత్తగంజు నిర్మింపనున్నటుల తెలియుచున్నది. దీనిచే రైతులకు కొంతసౌఖ్యము చేకూరునటుల తెలియుచున్నది యిక్కడిమాధ్యమిక పాఠశాల దినదినాభివృద్ధిచెందుచున్నది విద్యార్థులు వ్యాయామక్రీడలయందు చాలాశ్రద్ధ తీసికొనుచుందురు. ఇటీవలనే "ప్రపంక్తీబ్యాండ్ మెంటల్", అనునొకమ్యాచ్ స్థాపించియున్నారు ఒక పోటీ కూడాజరిగినది-అందులో ఈపాఠశాలబాలురే విజయమొందిరి-

గోలకొండ కవులసంచిక

చందాదారులకు	వెల రు	౧-౦-౦
ఇతరులకు	,, ,,	౨-౦-౦

జాగీరులో రెండు అణాలు మాఫీ

అసిఫాబాదు ఇస్ఫందారు ౨౯

నవాబు ప్రభువర్యుల ధర్మపత్ని ఆనుసరించు, నవాబు సుల్తానుల్ముల్కుబహద్దరుగారి యిలాకాలోని, …ములగిడపతాలుకాలోని జాగీరువాణాసాహెబాపేట గ్రామములో, ఈగ్రామపుజాగీరుదారయగు వాల్యసయ్యదుమ… ఆలీ మాసీరంజా ఖాద్రీ గారు ౧౩౪౬ ఫసలీ ఆబ్కారి సులో రూపాయి ౧కి రెండుఅణాలు మాఫీ చేసిరి.

గ్రంథాలయ స్థాపన యత్నము

[విలేఖరి]

ఆంధ్రనాయకులైన అక్కినేపల్లి జానకిరామారావుదొరవారు ఆలేరు గ్రామములో మూడు సంవత్సరములక్రితము రైసుమిల్ స్థాపించి ఎందరో బీదవాండ్రకు జీవనోపాధి కలిగించిరి. ప్రతి శుక్రవారము రెండుమూడువందలమంది బీదలకు బియ్యముయిచ్చి రక్షించుచున్నారు. ఈ రైసుమిల్ మేనేజరుఅగు మ రా. పి వేంకట్రావుపంతులుగారు ఈగ్రామములో ఒక గ్రంథాలయము స్థాపించ ప్రయత్నించుచున్నారు

బొగ్గుగనిలో ప్రమాదము

అసిఫాబాదు ఇస్ఫందారు ౨౯ —

బేలంపల్లిబొగ్గుగనిలో కొన్నిరోజులక్రిందట బండియల్లన్న అను కూలివాడు బొగ్గు త్రవ్వుచుండగా పైనుండినొకపెద్దబొగ్గుగడ్డ అతనిపై బడెను. అతడు వెంటనే స్మృతితప్పి పడిపోయెను. తదితరోద్యోగులు యల్లన్నను వైద్యశాలకు చేర్చిరి-వెంటనే మరణించెను-ఈ వార్త తెలియగనే బేలంపల్లికొలరీ సబుఇన్స్పెక్టరుయగు సయ్యదుమహమ్మదుహుసేన్‌గారు వెళ్లి, పంచనామాచేసి, ఆకస్మికప్రమాదమే మరణమునకు కారణమని తేల్చి శవము పూడ్పించిరి-

బీమాహ్యాబాదు శాఖ ఆదనపుకార్యదర్శిగారి పర్యటన

మహబూబునగరము, ఇస్ఫందారు ౨౧—

వ్యవసాయకుల ఋణవిముక్తి నార్థమై భూమ్యాబాదు శాఖ … నియమింపబడిన ఆదనపు కార్యదర్శియగు మిస్టర్ భరూచాగారు ౧౩౪౬ ఫసలి ఇస్ఫందారు ౧౪వ తేదిన మహబూబునగరము జిల్లా, పర్గితాలూకాలోని గ్రామమగు కొండుర్గునకు వచ్చేసి, నిర్మాణశాఖవారి బంగ్లాలో బసచేసిరి పరిసరగ్రామపు వ్యవసాయకుల ఋణవిముక్తి సాంతరము మరుసటిరోజు హైదరాబాదునకు చేరిరి-



సరోజినిదేవి మాటలకే
ప్రిన్సిపాలు భయము

విద్యార్థులకు జుర్మానా

లక్నో జనవరి ౩౦

లఖ్నోబాదునందు ప్రభుత్వకళాశాలలో విద్యార్థులు సరోజనీనాయుడుగారుపన్యసించిన సభకు వెళ్లినందుకు ప్రిన్సిపాలుగారు, పేరి రూ॥ ౨ జరిమానా విధించినట్లు తెలియుచున్నది పోస్టలుతల పువేసియున్నను, గోడలుదాటి అందరును పరుగెత్తిపోయిరి

ఎన్నికల ప్రచారములో కాంగ్రెసు
ప్రచారకునికి దెబ్బలు

తుని ఫిబ్రవరి ౧

ఎన్నికలప్రచారములో నొకభాగముగా శ్రీయుత రంగారావుగారి నాయకత్వమున యిచ్చటికాంగ్రెసు సైనికులు రాజాగారియింటిని సమీపించినప్పుడు రాజాగారినౌకర్లలో నొకడు రంగారావుగారిని కొట్టెను రంగారావుగారికి దెబ్బలుతగిలెను.

(ఆంధ్ర)

భారతదేశ ఎగుమతులు హెచ్చుట

యుద్ధసన్నాహముల ఫలితము

క్రొత్తఢిల్లీ, జనవరి ౨౯—

మొన్న డిసంబరుమాసములో భారతవ్యాపారపరిస్థితులను పట్టిచూడగా భారతదేశమునుండి ముడిసరకు ఎక్కువగా బ్రిటిషుదీవులకును, యూరపులోని తదితరదేశములకును ఎగుమతియగుచున్నట్లుల కన్పించుచున్నది పోయిన మాసములోను ఆహారపదార్థముల ఎగుమతులవలన ౨౦ కోట్లుఎక్కువఆదాయము వచ్చెను. దీనినిబట్టి ఏదోయుద్ధసన్నాహము జరుగుచున్నదనితోచుచున్నది. గోధుమలు, బియ్యము, కాఫీ, ప్రత్తి, ఉన్ని, సీసము, వేరుసెనగ, ఆవిసెగింజలు, జనపనారమున్నగునవి డిసంబరునెలలో భారతదేశమునుండి ఎగుమతియైనవి. ౧౯౩౫ సం॥ ఆహారపదార్థముల ఎగుమతులకంటె ౧౯౩౬ సం॥ డిసంబరు ఎగుమతులచే ౨౦ కోట్లుఎక్కువగావచ్చెను మొత్తముమీద ఎగుమతులు ఆరోజుడి ౬౮ కోట్లు ఎక్కువగానుండెను

బ్రిటిషుదీవులనుండి భారతదేశమునకు వచ్చుసరకుకంటె, భారతదేశమునుండి వెళ్లేసరకు ౭ కోట్లు ఎక్కువగానుండెను దిగుమతులుపడిపోవుచున్నందున ప్రభుత్వాదాయము తగ్గుచున్నదని ఆర్థికసభ్యుడు తెహాతహాపడుచుండెను ఇంతవరకు దిగుమతులలో అంచనాకంటె ౧౦ కోట్లుతగ్గెను సుంకము రాబడిలో ౨ కోట్లు తగ్గను ౧౯౩౬—౩౭ బడ్జెటులో లోటే ఉండునని ఇప్పుడూహించి చెప్పవచ్చును

ఎఱ్ఱజండాలు విసరుట—రైలుఆగుట

లక్నో జనవరి ౨౯ —

రైలువాపినను నేరముపై గోండాలో ఎఱ్ఱజండాలు పట్టుకొనినిలుచున్న నలుగురువాలంటీర్లు రైల్వేపోలీసువారిచే అరెస్టుచేయబడిరి

కాంగ్రెసు ప్రచారకునికి కాయశుద్ధి

మదరాసు, ఫిబ్రవరి౧ —

ఎన్నికల సందర్భమున కాంగ్రెసు తరఫున తీవ్రముగా చెన్నపురిలో ప్రచారము చేయుచుండిన శ్రీ బి యస్.శర్మగారిని నేటిఉదయము బేసిన్ బ్రిడ్జి జంక్షనుకువెళ్ళేదారిలో వాల్టాక్సురోడ్డున ఎవరో వెనుకనుండివచ్చి కళ్లుమూసి "రంగయ్యనాయుడుకు ఓటుకావలెనా", "వెంకటస్వామినాయుడుకు ఓటుకావలెనా" అని ఆక్షేపించుచు ఒక్కొక్కమాటకు ఒక్కొక్క దెబ్బచొప్పున తలపైన,గుండెపైన ఒలగు గాకొట్టిరి శర్మగారుస్పృహతప్పి రోడ్డుపై పడిపోయిరి తలపైగాయమేర్పడినది శ్రీశర్మగారికి డాక్టరు యు రామారావుగారిచికిత్సాలయమున గాయమునకు కట్టుకట్టిరి-

[ఆంధ్ర

ఎన్నికలలో కాంగ్రెసువిజయములు

తమిళనాడులో పదిమంది కాంగ్రెసుఅభ్యర్థులు పోటీలేకుండ ఎన్నుకొనబడిరి.

కాంగ్రెసు సోషలిస్టుగృహసోదా

లక్నో జనవరి ౨౯

అఖిలభారత విద్యార్థిసమితిలో కాంగ్రెసు సోషలిస్టుసభ్యుడయిన శ్రీయుత రామేశ్వరప్రసాదుగారి యింటినిపోలీసులు సోదాచేసిరి ఆక్షేపణీయమైనదేమియు ఆయనయింటిలో కనబడలేదని తెలియుచున్నది

ఎన్నికల ప్రచారముగావించుచుండిన ఈశాంతిసైనికులు రైలువచ్చుచుండగా ప్రక్కననిలిచిఎఱ్ఱజండాలు విసరగనియు, ఏదో అపాయమున్నదనితలచి రైలు ఆపబడెననియు చెప్పబడుచున్నది శాంతిసైనికులు రైల్వేపోలీసులచే అరెస్టుచేయబడిరి

నోబెలు బహుమతుల బహిష్కారము

హిట్లరుగారి ఆగ్రహము

బర్లిను జనవరి౩౦ —



హిట్లరుగారొక్రొత్తవిధమున ఒకఉత్తరువుచేసిరి—జర్మనీదేశమునకు అవమానమగుకలుగజేయుటచే జర్మనీప్రజలెవ్వరును నోబెలుబహుమతులను అంగీకరింపరాదని ఉత్తరువు వొసగుచున్నాను జర్మనీజాతీయబహుమతుల విధానము నేర్పరచుచున్నాను. సంవత్సరమునకు ౧౦౦౦౦౦ పౌనులు మువ్వురు జర్మనీప్రజలకు బహుమతులుగ ఇవ్వబడును—దేశమునకు, ప్రపంచమునకు గొప్పసేవజేసిన జర్మని ప్రజలకు బహుమతులివ్వబడును.

గడచినసంవత్సరము నోబెలుశాంతిబహుమానము జర్మనిదేశమునుండి రాజద్రోహనేరమున కారాగారమునకు నెడలగొట్టబడిన గొనొసట్స్కి అను గ్రంథకర్తకివ్వబడుటచే హిట్లరుగారీఉత్తరువును ప్రకటించిరి.

సామ్రాజ్యరక్ష— కోహినూరు వజ్రము

ఇక మూడు నెలలు ముగిసిన పిమ్మట మే నెలలో రవి యస్తమింపని బ్రిటిషుసామ్రాజ్యము యొక్క చక్రవర్తియగు ఆరవజార్జిగారి పట్టాభిషేకము లండనులో చాల వైభవముతో జరుగగలదు. అందుకు తగిన సన్నాహములన్నియు చేయుచున్నారు. అపరిమితమగు ఉత్సవములను చూచుటకై ఏర్పాటు చేయుచున్న స్థలములలో ఆ సభాస్థానము బ్రిటిషు సామ్రాజ్యమునకే, బిటను దూరములగు దేశములనుండి వచ్చు ప్రతినిధులకు నిర్ణయించబడినది. బ్రిటిషుదేశములను పెంపుకు రెండవస్థానము. విద్యుద్దీపాలంకారములు మున్నగు ఏర్పాట్లుకూడ చేయబడుచున్నవి. మన భారతదేశమునుండి ఆయుత్సవ వైభవములను చూచుటకు ప్రభుత్వోద్యోగులు అనేకులు వందలకొలది ఎక్కువమంది పోవుచున్నారు. మీరందరు ఒకజట్టుగ పోయి మే నెల ౪ తేదినుండి మూడువారములకాలము "హాంప్టన్ కోర్టు" ను విడిదిగ చేసుకొని, దానిని సర్వవిధముల భారతభూమి యనిపించెదరు. వీరిలో సైనికోద్యోగులు, భారత వైద్యశాఖోద్యోగులు, సంస్థానములలోనుండు బ్రిటిషు ఆఫీసరులు, వైమానికోద్యోగులు, గలరు. ఇంతేగాక భావల్పూరు, భోపాలు, భావనగరు, మైసూరు, తిరువాన్కూరు, మున్నగు ముప్పదిరెండు సంస్థానములవలెనే మన హైద్రాబాదు సంస్థానము తమ ఉద్యోగులను కొందరిని లండనుకు పంపదలచుకొని యున్నది. ఇట్లు స్టేట్స్మన్ పత్రిక యొక్క ఢిల్లీవిలేఖరి తెల్పుచున్నాడు.

ఆపట్టాభిషేకసమయమున బ్రిటిషు మహారాజకిరీటముపై భారతీయులకు చారిత్రికముగ సుప్రసిద్ధమైన కోహినూరువజ్రము అలంకరింతురు. దానిని మనభారతీయులు చూడవచ్చును. ఈకోహినూరు వజ్రముయొక్క పూర్వచరిత్ర చాలదారుణమైనది. ౧౦౬—౧౦ క్యారెట్లుగల ఈఅమృతమణియొక్క వియోగముచే పూర్వమే కష్టసామ్రాజ్యములు కూలినవి. ఆట్టివజ్రమిప్పుడు మరల బ్రిటిషుమహారాణిగారిశిరము నలంకరింపబోవుచున్నది.

ఈమహామణి మొట్టమొదట ఎక్కడ వెలసెనో ఇప్పటికిని ఎవరికిని తెలియదు. అమణినిగురించి మొదట ౧౫౨౬ వ సంవత్సరములో వ్రాయబడిన ఒకపుస్తకములో చెప్పబడినది. ఈమణి ఎల్లప్పుడును రాజమణియే. దీనిని ధరించినవారలు ఈమణిని పోగొట్టుకొనినరాజు వెంటనే తనసామ్రాజ్యమునుగూడ గోల్పోవుదురని తెల్పుచున్నవి చరిత్రవల్లగూడ ఈగాథయే ధ్రువపడుచున్నది.

మొఘలులరాజుయొక్క మనుమడగు బాబరు భారతదేశముపై దండెత్తివచ్చుటయే ఈకోహినూరువజ్ర విషాదాన్త మహానాటకమునకు ప్రారంభము. అప్పుడు ఢిల్లీసామ్రాజ్యచక్రవర్తిగనున్నవాడు బాబరుతో సంధిచేసికొనకోరి ఆనురాగచిహ్నముగా ఈమణిని బాబరుకు సమర్పించెను. అంతటితోపటి ఆచక్రవర్తి వంశము సామ్రాజ్యమునుండి తొలగి బాబరునుండి మొఘలాయి చక్రవర్తివంశము ప్రారంభమై ఢిల్లీసామ్రాజ్యము ననుభవించసాగెను.

మొఘలాయి చక్రవర్తులలో కడపటివాడగు మహమ్మదుషా కాలములో నాదిర్‌షా హిందూదేశముపై దండెత్తి కొల్లగొట్టునపుడు ఈఅమూల్యరత్నమును అపహరించుకొనెను. సరి అంతటితో మొఘలాయి సామ్రాజ్యపతనము జరిగెను.

నాదిర్‌షా వంశీయులు కొంతకాలము మణితోపాటు సామ్రాజ్యమును అనుభవించిరి ... ఆఫ్ఘనిస్థాన ప్రభువులలో ... రంజిత్‌సింగు ... మణిని పంజాబునుండి ... కొనిపోయెను ... అతని కిరీటమునలంకరించెను.

... కొందరు ... కొంతకాలము ... కొనిరి. కొంత మనకు వారి ...

భారతదేశము పూర్తిగా విద్యావంతమగుటకు ఇక ౧౦౦౦౦ ఏండ్లు

౧౯౨౧—౨౨ నుండి ౧౯౩౫—౩౬ సం వరకును భారతదేశమందు విద్యాభివృద్ధినిగూర్చి భారతప్రభుత్వమువారు ప్రకటించిన నివేదికను విమర్శించుచు "కాంగ్రెసు సోషలిస్టు" అనుపత్రిక ఇట్లు వ్రాసినది.

"ఈనివేదికలో లోపములన్నిటిని సరిపుచ్చుటకు ఒకటే ఉపలక్షణము కనబడుచున్నది. అదేమన, స్త్రీల పాఠశాలలసంఖ్యయు విద్యార్థుల సంఖ్యయు ౧౯౨౧-౨౨ నుండి ౧౯౩౫-౩౬ వరకు పెరిగినది. అనగా మొదట ప్రతి పదివేలజనసంఖ్యకు ౧౬౨ గాయుండినది సంఖ్య ౨౨౦ లెక్కవరకు పెరిగినదని యర్థము. కాని ఈ హెచ్చుదల ఒక లెక్కలోనిది కాదు. ఏలనన ఇందుచే మొత్తము జనసంఖ్యలో మొత్తము విద్యావంతులసంఖ్య యొక్కభాగము ఎంతయుండునో అది విశేషము హెచ్చలేదు. ప్రతిపదివేలకు ౧౯౨౨ నుండి ౧౯౨౬ వరకు మాత్రమే హెచ్చినది. అనగా మనదేశములో విద్య ప్రతి ఆయిదేండ్లకు ప్రతి వేలజనసంఖ్యకు ౫ లెక్కన హెచ్చుచున్నది. ఈలెక్కప్రకారము మరి ౧౦౦౦౦ ఏండ్లు బ్రిటిషురాజ్యము సుఖముగా నుండునో మనదేశమంతయు పూర్తిగ విద్యావంతముకాగలదు."

...లలో నొకడు షాజహానాదిర్షా వంశీయులవలెనే అవివేకమువల్ల ఈమణిని భారతీయ ఒకభారతీయవర్తకునికి అమ్మెను. అంతటితో రంజిత్‌సింగు స్థాపించిన సామ్రాజ్యము కూడ పోయెను.

ఆవర్తకునినుండి ఆమణి లాహోరు సంస్థానమునకు లభించెను. లాహోరుసంస్థాన ప్రభువుయొక్క రాజ్యమునుపోకుండ ఈమణి చక్కగ సంరక్షించుననే అక్కడ అనుకొనుచుండిరి. కాని ఇంగ్లీషువారల తూర్పు ఇండియాకంపెనీ భారతదేశమునచేరి వ్యాపారము చేయుచున్న కాలములో లాహోరుసంస్థానమువారు ఆమణిని ఆకంపెనీవారికమ్మి ఆయుధములను సరకులను కొనిరి. అటుతర్వాత కొన్నిదినములకే ఆ సంస్థానము దివాలాదీసెను.

తూర్పు ఇండియాకంపెనీవారు విక్టోరియా మహారాణిగారి అభిమానము సంపాదించదలచి కోహినూరువజ్రము వారికి సమర్పించుకొనిరి. అదిమొదలు ఆకంపెనీ ఊరు పేరు లేకుండ పోయెను.

విక్టోరియామహారాణిగారు మరణించుటకుముందు ఈవజ్రమును బ్రిటిషురాజులు గాక రాణులుమాత్రమే ధరించవలెనని నిర్ణయించిపోయెను.

కోహినూరునకు సంబంధించినగాథలో రాణీమణియేయుండుటచేతను ... పోవుటచేతను వజ్రమును పోగొట్టుకొని సామ్రాజ్యములను పోగొట్టుకొన్నవారందరు పురుషులే యగుటచేతను, ఒకవేళ స్త్రీ ధారణచేయుట ఈమణిని పోగొట్టుకొన్నను, బ్రిటిషు సామ్రాజ్యము పోవలదు—అని విక్టోరియామహారాణిగారు తలంచుకొని ఆ—మొదలు బ్రిటిషురాణులు మాత్రమే ఈమణిని ధరించుటకు అర్హులనిర్ణయించెను.

ఆపరేషన్ లేకుండ

వరిబీజము, బుడ్డ, గిలక. వాపు, పోటు, కొంతకాలమునుంచి ఉన్నప్పటికి ఆపరేషన్ అవసరములేకుండగా లోపలికి పైకి మందులవల్ల గ్యారంటుగా కుదర్చబడును. 1 మాసములో గుణములేకపోతే మీసొమ్ము ముదరాయిచ్చుటకు గ్యారంటు 1 సీసా రెండుమందులు రు, 10. వి. పి ఖర్చులు 0-8-0

డా. రత్నం బ్రదర్సు మెడికల్ హాలు, ౨౫౨౫ బి, మలకపేట, హైద్రాబాదు.